620) బౌళి

ప॥ సర్వాత్మకుడవు సర్వేశ్వరుడ నా- । పూర్వాపరాలు నీకే భువి సమర్పయామి ॥

చ॥ వేగిలేచి నే జేసే పెడచేత నీ చేతే । ఆగడపు మాటాడిన నది నీ మాటే ।
ఆగము భోగములు నా యన్నపానాదులు మరి । శ్రీగురుడ నాలోని చింతయు నీ చింతే ॥

***************************************************************************



***************************************************************************

చ॥ కోపము శాంతములును గుణావగుణము నా- । చూపును నీ సాకారరూపమే ।
పాపపుణ్యములు నా ప్రాణవాయువులును । శ్రీపతి నా సంసారసేవయు నీసేవే ॥

చ॥ ఉదయాస్తమపుదినా లున్నాడ నీ దినములే । యెనుచు నేను నీ వాడ నింతా నీవె ।
అదివో శ్రీవేంకటేశ అంతరియామిని నీవే । నిదుర మేల్కొనుటయు నీ మహిమే ॥